18వ వసంతం
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,22 జనవరి 2025



# కిమ్మలగడ్డ నుండి చిన్న రెల్లంగి పాడుకు రహదారి నిర్మాణం చేపట్టాలి

**- ఆదివాసి జేఏసీ నాయకులు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బడదనాంపల్లి పంచాయతీ కిమ్మల గడ్డ నుండి చిన్న రెల్లంగిపాడు గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని ఆదివాసి జేఏసి నాయకులు వంతు బాలకృష్ణ,దొడ్డం రెడ్డి రామకృష్ణ,బి. రామకృష్ణలు కోరారు. పంచాయతీకి చెంది లోతట్టు గ్రామాలైనఅమ్మిరేకుల కొత్త వీధి,కిమ్మల గడ్డ గ్రామాలకు చెందిన పి వి టి జి కొండరెడ్డి కులస్తులు ఆధార్, రేషన్, పట్టాదారు పాస్ బుక్, కుల ధ్రువీకరణ తదితర పనులు నిమిత్తం బడద నాంపల్లి సచివాలయానికి 21 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కాగా కిమ్మల గడ్డ నుండి చిన్న రెల్లంగిపాడు వరకు రహదారి నిర్మాణం, స్లాబ్ కల్వర్టు పనులు చేపట్టినట్లయితే సుమారు 17 కిలోమీటర్లు తగ్గి 6 కిలోమీటర్లు దూరంలోనే సచివాలయం చేరుకోవడం జరుగుతుందన్నారు. ఇదివరకే డబ్ల్యూ బి ఎం వర్క్ లో సిడి వర్క్స్ కిమ్మలగడ్డ నుండి చిన్నరెల్లంగి పాడు వరకు పనులు మంజూరు అయినప్పటికీ ఇప్పటి వరకు అధికారులు నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు. మంజూరైన పనులను తక్షణమే ప్రారంభించి ఆయా గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించవలసిందిగా కోరడమైనదన్నారు. లేని పక్షంలో రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం ముందు ఆయా గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని ఆదివాసి జెఏసి నాయకులు హెచ్చరించారు.

# అక్షయ గ్రాండ్ అనుమతులు బోగస్



సెట్ బ్యాక్స్ లేకుండా సాగుతున్న అక్షయ గ్రాండ్

కుడా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాలు


- లక్షల్లో ఇంపాక్ట్ ఫీజు ఎగవేత
- ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ఇరుకైన సెట్‌బ్యాక్స్ భవంతిలో అక్షయ గ్రాండ్
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించరా..?
‘ వాహనాల పార్కింగ్ స్థలం లేదు
- వేడుకలకు వచ్చే బంధువులు స్నేహితుల ప్రాణాలు పణంగా పెడుతున్న యాజమాన్యం
- బిఎ నెంబర్లు - 49 మరియు 50లుగా ఇంటి నిర్మాణాల కోసం అనుమతుపొంది... అక్షయ ఫంక్షన్‌హాల్ ఎలా నిర్మించారు..?
- గత పంచాయితీ కార్యదర్శి ప్రియాంక మామూళ్లకు అవినీతి బరితెగింపు
-లైసెన్స్ టెక్నికల్ పర్సన్ అక్రమాలు చాలా ప్రమాదం..!
-అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆదాయానికి మంగళం
-ఎల్‌పి నెంబరు 324/84లో సామాజిక స్థలమూ ఆక్రమణ

## రెండు ఇంటి ప్లాన్‌లతో మోసం


కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ప్రియాంక అవినీతి అక్రమాల బాగోతం బయటపడింది. సర్వే నంబరు 331/2 ,ఎల్‌పి నెంబరు 324/84లో ప్లాట్ నెంబరు 7లో 427 చదరపు గజాలుగా ఉండగా.. ఆ ప్లాటును రెండు ముక్కలుగా చేసి బిఎ నెంబరు -49 లో గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ అంతస్తులలో 336 స్క్వేర్ మీటర్లలో ఒక్కొక్క అంతస్తులో రెండు బెడ్ రూమ్‌ల ఇంటి నిర్మాణానికి అవినాష్ అనుమతి పొంది ఉన్నారు. 427 చదరపు గజాలలో విడదీసిన స్థలం 80 చదరపు గజాలలో టి ప్రసన్న పేరుతో బిఎ నెంబరు - 50గా సింగిల్ బెడ్ రూమ్ మూడు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు పొందారు.అలా విడివిడిగా ఇంటి నిర్మాణాలు అనుమతుల ప్రకారం నిర్మించకుండా మెత్తం స్థలం 427 చదరపు గజాలలో కమర్షియల్‌గా అక్షయ గ్రాండ్ ఫంక్షన్‌హాల్ నిర్మించేశారు.అందుకే ఈనిర్మాణ అనుమతులు బోగస్‌గా ప్రజలు మొత్తు కుంటున్నారు. దీనికి తోడు తూర్పు వైపు ఉన్న లే-అవుట్ పార్క్ స్థలాన్ని సైతం కబ్జా చేసినట్లుగా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ స్థలానికి ఉత్తరం వైపు లే అవుట్ 60 అడుగుల రోడ్డుకు ఆనుకుని కమర్షియల్‌గా ఫంక్షన్ హాల్ నిర్మించారు. జీవో 117 ప్రకారం ఈ నిర్మాణానికి కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఇంపాక్ట్ ఫీజులు లక్షల్లో చెల్లించి నిర్మాణ అనుమతులు పొందాలి.దీనిని ఎగవేయడానికే లైసెన్స్ టెక్నికల్ పర్సన్,గత పంచాయితీ కార్యదర్శి , కౌడాలోని అధికారులు , ప్రజా ప్రతినిధులు అండతో అక్రమానికి బరితెగించారు.ఇందులో కీలకంగా గత తిమ్మాపురం పంచాయితీ కార్యదర్శి కేలంగి.ప్రియాంక మయూరి అవినీతి అంతా ఇంతా కాదని, ప్రతీ ఫైల్‌కు లంచం ఇవ్వాల్సి వచ్చేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అక్షయ గ్రాండ్ అనుమతుల బోగస్ వ్యవహారం, గత పంచాయితీ కార్యదర్శి,లైసెన్స్ టెక్నికల్ పర్సన్‌ల అక్రమాలు, అవినీతిపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్ర స్థాయిలో పరిశీలనాత్మక కథనం..

సూర్య బ్యూరో ఉమ్మడి గోదావరి జిల్లాలు :

- మిగతా 2 లో..



బిఎ నెం 49గా అనుమతులు పొందిన ఇంటి నిర్మాణ ప్లాన్



బిఎ నెంబర్ 50గా అనుమతులు పొందిన ఇంటి నిర్మాణ ప్లాన్



ఎపి నెం 324/84లో సామాజిక స్థలం చూపించే మ్యాప్

# ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు ఆపలేరా?

– సబ్ కలెక్టర్‌కు ఆదివాసీ నాయకులు ఫిర్యాదు



**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు ఆపలేరా? ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేదా? చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి అడ్డంకి ఏంటి? అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ప్రశ్నించారు. ఏయస్సార్ జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో అక్రమ కట్టడాలు ఆగడం లేదని, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంపచోడవరంలో ఐటీడీఏ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని ‘ఆదివాసీ సంక్షేమ పరిషత్’ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు మంగళవారం తెలిపారు. గత కొన్ని నెలలుగా 1/70 చట్టం అమలులో ఉన్న అడ్డతీగల మండల కేంద్రం, డి. భీమవరం, దుప్పులపాలెం గ్రామాలలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు కడుతున్నారని, వాటిని నిలుపుదల చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామ సచివాలయం స్థాయి నుండి, సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఐటీడీఏ పీవో స్థాయి వరకు ఎన్నో ఫిర్యాదులు ఇచ్చిందని, అయినా అధికారులు ఈరోజు వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు ఎలా అమలు జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అతిక్రమించి జరుగుతున్న అక్రమ కట్టడాలను అధికారులు ఆపలేరా? ఆ అధికారాలు మీకు లేవా? లేక ఏజెన్సీ చట్టాలపై మీకు అవగాహన లేదా? చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడానికి మీకు ఉన్న అడ్డంకులు ఏంటి? అని అధికారులను ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, అడ్డతీగల నాయకులు పీత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహణ





**ఎటపాక, మేజర్ న్యూస్ :** మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో మండల స్థాయి క్రీడలు 21, 22 తేదీలలో భాగంగా మొదటిరోజు ఆశ్రమ ఉన్నత పాఠశాల నల్లకుంట నందు క్రీడా ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా కారం సుబ్బారావు మెజిస్ట్రేట్ మరియు తహసిల్దారు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండాను ఎగరవేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు క్రీడా జెండాను ఎగరవేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కారం సుబ్బారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసం, శరీరాన్ని దృఢంగా ఉంచడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీలలో స్నేహపూర్వక వాతావరణం తో ఆటలాడి మీ పాఠశాలకు గుర్తింపును తీసుకురావాలని విద్యార్థులను కోరారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, కణితి శేఖర్, సున్నం లక్ష్మి, సత్యనారాయణ, ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, కాక రాజు, బద్ది ప్రసాదు, పొడియం విజయ్, సోడే నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వెంకట సుధామాధురికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఆర్.వెంకట సుధామాధురి సిద్ధాంత వ్యాసం “ఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ పెర్ఫార్మెన్స్, కంబషన్ అండ్ ఎమిషన్ అనాలిసిస్ ఆన్ డీజిల్ ఇంజిన్ ఫ్యూయల్డ్ విత్ బయోడీజిల్ బ్లెండెండ్ విత్ నానో పార్టికల్స్” జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి ‘డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ’ అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఆర్.వెంకట సుధా మాధురి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్) డైరెక్టర్ &మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.స్వర్ణకుమారి ఆధ్వర్య పర్యవే క్షణలో సమర్పించారు.

# కృష్ణంరాజు ప్రతిభ పురస్కార్ అవార్డు అందుకున్న కల్కి





**యు.కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక వారి ఆధ్వర్యంలో చలనచిత్ర కథానాయకుడు కృష్ణంరాజు జయంతి సందర్భంగా రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా పురస్కార్ అవార్డు-2025కుగాను కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన సినీ నటుడు పేరూరి కల్కి కామేశ్వర రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఎఫ్.టి. పి. సి సమావేశంలో, తెలంగాణ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, సినీనటులు కృష్ణుడు, ప్రముఖ హాస్య నటులు గౌతమ్ రాజు ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కల్కి మాట్లాడుతూ రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా పురస్కార అవార్డుకు ఆయన ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. తనకు వచ్చిన అవార్డులలో ఇది ఎంతో ప్రత్యేకమైనదని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బాల సంజీవిని కిట్లు

**- సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాలు ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బాల సంజీవిని కిట్లు సకాలంలో అందజేయాలని సంబంధిత అధికారులను రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో మంగళవారం ఏజెన్సీ మండలాల సిడిపిఓ లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులతో బాల సంజీవిని కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలన పై సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రక్తహీనత లేకుండా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఐదు రకాల వస్తువులుతో కూడిన బాల సంజీవిని కిట్లను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందజేయాలన్నారు. ప్రతీ నెల అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు, పాలు ఏ తేదీలలో సరఫరాదారులు తీసుకువస్తున్నది, అదేవిధంగా లబ్ధిదారులకు గుడ్లు పాలు ఏ విధంగా సరఫరా చేస్తున్నది ఐసిడిఎస్ సిడిపిఓలతో మాట్లాడి ఆమె ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న బాల బాలికలకు ఆటపాటలు, పౌష్టిక ఆహారంతో సహా పిల్లలకు చదువు చెప్పాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 21 సంవత్సరాలు నిండకుండా బాలికలకు బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత సంబంధిత సచివాలయాలకు సంబంధించిన మహిళ పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. ప్రతీ గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన కొరకు 14 సంవత్సరాల బాల బాలికలకు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. 21 సంవత్సరాలు బాలికలకు వయస్సు నిండకుండా పెళ్లి చేస్తే ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడతారని బాలికలకు తెలియజేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినప్పుడు వెంటనే కేసులు బుక్ చేసే విధంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అదేవిధంగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సచివాలయాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. సచివాలయాలకు సంబంధించిన సిబ్బంది ప్రతీరోజు ఏ పనులు చేస్తున్నారో పరిశీలించి, సచివాలయాల ద్వారా వివిధ రకాల సేవలు ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివోలు సంధ్యారాణి, లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, దేవమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి. ప్రకాష్ కుమారి, సత్యవతి, గ్రామ సచివాలయాలు మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**– తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్విరామంగా జగ్గంపేట సెంటర్లో నిర్వహణ**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్క సీతమ్మ గారు అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మ గారిని మా నాయకులు పవన్ కళ్యాణ్ గారు ఆదర్శం గా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, కాకిలేటి బాబ్జి , అంకం ఓం , గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, తుమ్మల ఫణీంద్ర, తుమ్మల మనోజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అత్యవసరంగా పుష్కర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి లేఖ

**- పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తాళ్లూరు గ్రామంలో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం పునఃనిర్మాణం చేపట్టి సిమెంట్ పైప్ లైన్ తీసివేసి ఎమ్మెస్ ఐరన్ పైప్ లైన్ వేయడంతో పాటు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు రిపేర్ చేసి రైతన్నలకు వచ్చే ఖరీఫ్ పంటకు సాగునీరు అందివ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతన్నలను ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారికి, గౌరవ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు గారికి, గౌరవ జిల్లా కలెక్టర్ వారికి రైతులందరి పక్షాన రిజిస్టర్ పోస్ట్ ద్వారా మెయిల్, ఫ్యాక్స్ ద్వారా తక్షణ సమస్య పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. సిమెంట్ పైపులు బయటకు తీసి ఎమ్మెస్ ఐరన్ పైపులు వేసే ప్రక్రియలో ప్రస్తుతం భూమిలో ఉన్న 2100 సిమెంట్ పైపులను భద్రంగా బయటకు తీసి నియోజకవర్గంలో రైతుల పంట పొలాలకు రాకపోకలకు అనుకూలంగా ఉండటానికి పైపు కల్వర్టులు నిర్మించాలని కూడా లేఖలో కోరారు.

# మిషన్ ద్వారా పూతరేకులు తయారీపై అవగాహన



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** నూతన విధానంలో మిషన్ ద్వారా పూతరేకుల తయారీ పై అవగాహన కల్పిస్తున్నట్లు డిఆర్పి ఈశ్వర్, ఏపిఎం గంగాధర్‌లు అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నూతన విధానంలో పూతరేకులు తయారీపై ఎలక్ట్రికల్ మిషన్ ద్వారా పూతరేకుల తయారీపై డ్వాక్రా మహిళలకు నూతన విధానంలో పూతరేకులు మిషన్ ద్వారా చేయుటకు మహిళలకు చేయూతగా డిఆర్డిఏ ద్వారా 35 శాతం సబ్సిడీతో ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి పైడ్రాజు యానిమేటర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.





# బిఆర్‌కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** లి ప్రముఖ న్యూస్ ఛానల్ బిఆర్‌కె న్యూస్ 2025 క్యాలెండర్‌ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆవిష్కరించారు. ఇర్రిపాక తన నివాసంలో బిఆర్‌కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించి బిఆర్‌కె న్యూస్ రిపోర్టర్ బాపిరాజు, ఇతరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం సంచలన వార్తలు టెలికాస్ట్ చేస్తూ, ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తన మీడియా ద్వారా తీసుకెళ్తున్న బిఆర్‌కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్‌కె న్యూస్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం జగ్గంపేటకు చెందిన ప్రముఖ శరణ్య మొబైల్ అధినేత రాజేష్ కూడా బి ఆర్ కే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వీరితోపాటుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, కూటమి నాయకుల వల్లే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా - జ్యోతుల నవీన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉత్తరాంధ్రకే కాకుండ యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారంగా నిలిచిన విశాఖ కర్మాగారం వేలాదిమంది తెలుగువారు కలిసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికిగాని, విశాఖ ఉక్కుపై కేంద్రంతో మాట్లాడడానికి గాని ప్రయత్నించలేదని నవీన్ అన్నారు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి రాష్ట్ర అభివృద్ధికి ఈ ఆరు నెలల కాలంలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు నిధులు సమకూర్చారని, నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందనీ నవీన్ అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా



పరిరక్షించాలి అని చంద్రబాబు, కూటమి నాయకులు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారనీ. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైనా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్దిరోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు.

నేడు స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. అలాగే 75 సంవత్సరాల వయసులో కూడా తమ నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడడమే కాకుండా దావోస్ వెళ్లి అంత చలిలో కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి కృషి చేస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని, ఆయన వెంట యువ నాయకులు తదితరులు కూడా ఉండడం, రాష్ట్ర అభివృద్ధిలో వారు కూడా ఎనలేని కృషి చేయడం కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆనందదాయకమని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ పత్రిక సమావేశంలో రామదేవు సీతయ్యదొర, పేరాబత్తుల రాజశేఖర్, పోతుల మోహన్రావు, అడబాల ఆంజనేయులు, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## భూ విలువ పెంపుపై 24 వరకు అభ్యంతరాల స్వీకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉన్న భూముల మార్కెట్ విలువ పెంపుకు సంబంధించి, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రతిపాదన కాపీలు పెట్టామని, సబ్ రిజిస్ట్రార్ పి.విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ మార్కెట్ విలువపై అభ్యంతరాలను ఈ నెల 24వ తేది సాయంత్రం వరకు ప్రజల నుంచి స్వీకరిస్తామని చెప్పారు. అలాగే ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయంకు, తహశీల్దార్లకు ఉత్తర్వులు పంపించామని పెరిగిన విలువలు ఫిబ్రవరి 1 నుండి అమల్లోకి రానున్నాయని, సబ్ రిజిస్ట్రార్ విజయలక్ష్మీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సిబ్బంది సుర్ల కాశీ, తదితరులు ఉన్నారు.

## జె.ఎన్.ఎం. హైస్కూల్ నందు రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు రోడ్ సేఫ్టీ నెంబర్ బోడపాటి కాంతం (శ్రీకాంత్ స్పీచ్ థెరపి ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఉమెన్ అసోసియేషన్ ఫౌండర్ & ఛైర్మన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రోడ్ సేఫ్టీ మెంబర్ కాంతం పిల్లలకు రోడ్డుపై కుడి, ఎడమ నడకల గురించి, రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలో వంటి వాటిపై విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.అపర్ణ, పి.సంధ్య, పిఇటి నాగార్జున, సిబ్బంది కె.లక్ష్మి, బర్ల నాగమణి, బి.నాగమణి, టి.లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వృధా అవుతున్న త్రాగునీరు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పబ్లిక్ కుళాయికి హెడ్ లేకపోవడంతో విలువైన త్రాగునీరు వృధా అవు తోంది. అధికారులు పట్టించుకుని త్రాగునీరు వృధాను అరికట్టాల్సి ఉంది. సామర్లకోట పట్టణం లోని బ్రౌణపేట డా. బి ఆర్ అంబేత్కర్ పార్కు వెనక భాగంలో కమ్యూనిటీ హాలు ప్రహరీ కి కాలనీ ప్రజల అవసరార్థం పబ్లిక్ కొళాయిని ఏర్పాటు చేశారు. అయితే చాలా కాలంగా కుళాయికి హెడ్ లేకపోవడంతో త్రాగునీరు వృధా జరుగుతుంది. అయితే స్థానిక ప్రజలే వారి అవసరాల అనంతరం కుళాయి పైపులో కర్రముక్కలు పెట్టి నీటి సరఫరాను నిలుపుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ విలువైన త్రాగునీరు వృధా జరుగుతుంది. కొద్ది రోజుల్లో ఎండల తాపం పెరిగే అవకాశం ఉండగా త్రాగునీటి ఎద్దడి ఏర్పడితే ఉన్న కాస్త జలాలు వృధా కాకుండా చూస్తే మంచిది. కాబట్టి మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి కుళాయికి హెడ్ ఏర్పాటు చేసి త్రాగునీతి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో

# రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 36వ రహదారి మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ కమీషనర్ కె.శ్రీధర్ మరియు పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డా.పరుచూరి కృష్ణారావు, పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రసాద్, ఎంవిఐలు హరనాథరెడ్డి, కళాజ్యోతి, పోలీస్ సిఐ వై.ఆర్.కె.శ్రీనివాసరావు, ఎస్సైలు యు.వి.శివనాగబాబు, మెడికవర్ ఎమర్జన్సి విభాగాధిపతి డా.ప్రకాష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కమీషనర్ కె.శ్రీధర్ మాట్లాఉతూ బస్‌ల ఫిట్‌నెస్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, కావున కళాశాలల వాహనాలకు ఎప్పటికప్పుడు ఫిట్‌నెస్ తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు. బస్‌లు నడిపేటపుడు డ్రైవర్లు నిర్లక్ష్యంగా ఉండకూడదని, కళాశాలల్లో బస్ డ్రైవర్లుగా ఉండేవారు ఆరోగ్య విషయంలో సురక్షితంగా ఉంటూ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు గురయ్యేవారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, కావున వాహనాలు నడిపేటపుడు సెల్ ఫోన్స్ వాడరాదని, వాహన చోదకులు హెల్మెట్స్, సీట్ బెల్టు, తప్పనిసరిగా ధరించాలని, రహదారి నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కె.ప్రసాద్, హరనాథరెడ్డి, కళాజ్యోతిలు వాహన ప్రమాదాలపై, వాహనాలు నడిపేటపుడు పాటించవలసిన నియమ నిబంధనలపై విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ డైరెక్టరు ఎం.వి.హరనాథబాబు, వైస్‌ప్రెసిడెంట్, డైరెక్టర్ అకడమిక్స్ డా.కె.సత్యనారాయణ, ప్రిన్సిపల్ డా.జి.నరేష్, డీన్ ఆర్ & డి డా.పి.మాచిరాజు, డీన్ కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ డా.ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ డా.వై.జయబాబు, వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ అధ్యాపకులు, రోడ్ సేఫ్టీ నెంబర్ బోడపాటి కాంతం (శ్రీకాంత్ స్పీచ్ థెరపి ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఉమెన్ అసోసియేషన్ ఫౌండర్ & ఛైర్మన్), కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షయ గ్రాండ్

# అనుమతులు బోగస్

**సూర్యబ్యూరో ఉమ్మడి గోదావరిజిల్లాలు :** కాసులమత్తులో అధికారులు తూగుతుంటే.. కాసులు వర్షం కురిపించే ప్రాంతంలో అక్రమాలు యధేచ్ఛగా సాగిపోతున్నాయి. ఎల్‌పి నెంబరు 324/84 లో ప్లాట్ నెంబరు 7 లో 427 చదరపు గజాల్లో లే అవుట్ 60 అడుగుల రోడ్డును ఆనకుని అక్షయ గ్రాండ్ పేరుతో అతి పెద్ద వాణిజ్య ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతోంది.ఈనిర్మాణానికి కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీకి ఫీజులు కట్టలేదు...వారి నుంచి అనుమతులు పొందలేదు. మరి నిర్మాణం ఎలా సాగుతోంది..? ల్కెసెన్స్ టెక్నికల్ పర్సన్ మాయతో కొందరు అధికారులు జతకట్టి భారీ మోసానికి పాల్పడ్డారు. గత పంచాయితీ కార్యదర్శికి లక్షల్లో ముట్టిజెప్పి దోడ్డిదారిలో అనుమతులు పొందారని తెలుస్తోంది. అంతేకాక ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నానా అడ్డుదార్లు తొక్కడంతో పాటు.. నిబంధనలు కాలరాశారు.. నిబంధనలు తుంగలో తోక్కి లేని అధికారాలతో పంచాయతీ గత కార్యదర్శి ప్రియాంక బోగస్ అనుమతులు జారీ చేసేశారు. ఇంత అవినీతి తతంగం నడిచినా... 427 చదరపు గజాల్లో కౌడా అనుమతులు తీసుకోకుండా,ఆదాయానికి ఎగనామం పెడుతున్నా పట్టించుకునే అధికారే లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పంచాయితీ కార్యదర్శి 350 చదరపు గజాల లోపున ఉన్న స్థలాల్లో ఇంటి నిర్మాణానికి మాత్రమే అనుమతులు జారీ చేయాలి. కమర్షియల్ కట్టడాలకు అనుమతులు ఇచ్చే అధికారం లేదు. కానీ 427 చదరపు గజాల స్థలాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా రెండుగా విభజించి రెండు ఇళ్ల నిర్మాణానికి ప్లాన్‌లు తీసుకుని మోసపూరితంగా కమర్షియల్‌గా ఫంక్షన్ హాల్‌ను గూడిపుఠాణీగా నిర్మించేశారు. దీని వల్ల లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. ఫంక్షన్ హాల్‌లో ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు. ఫైర్ సేఫ్టీ నామ్స్ ఎక్కడా పాటించలేదు. భవంతి చుట్టూ సెట్‌బాక్స్ సైతం వదలలేదు. 60 అడుగుల రహదారికి ఆనుకుని కమర్షియల్ నిర్మాణాలు చేస్తే జీవో నెంబరు %-% 117 ప్రకారం ఇంపాక్ట్ ఫీజులు చెల్లించాలి. ఈ ఫీజులు ఎగవేశారు. తూర్పు వైపున ఉన్న సామాజిక స్థలాన్ని ఆక్రమించి సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. అయినా పంచాయతీ పాలకవర్గం గాని, అధికారులు గాని ఆపకపోవడం చాలా దారుణం.ఈ ఫంక్షన్ హాల్‌నిర్మిస్తున్న తీరుఅధికారుల పనితీరును వెక్కిరిస్తున్నాయి. అక్రమాలకు రోడ్డు వేసి అండకేవలం ఒకేఒక కట్టడానికి రోడ్డు వేయడం ప్రజాధనం వృదా కాదా.అధికారులు దాహసం అన్నారు.నిమిషాల మీద రోడ్లు వేసేసారు.దీనిపై విచారణ చేయ్యాలి.

**-సెట్‌బాక్స్‌కు మంగళం**...అక్షయ గ్రాండ్ ఫంక్షన్ చుట్టూ నిబంధనల ప్రకారం వదలాల్సిన సెట్‌బాక్స్‌ను విడిచిపెట్టలేదు. ఒక్కటే మార్గం ఉండడం వల్ల ప్రమాదం జరిగితే రక్షించడానికి కావలసిన సహాయ చర్యలు అందని పరిస్థితి ఉంది. ఈ కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఎక్కువగా కనిపిస్తోంది. ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చలేదు. యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా నిబంధనలు కాలరాస్తూ బోగస్ అనుమతులతో ఫంక్షన్ హాల్ నిర్మించేస్తున్నారు.

**-ల్కెసెన్స్ టెక్నికల్ పర్సన్ అక్రమాలు**..ల్కెసెన్స్ టెక్నికల్ పర్సన్ భవన నిర్మాణాల కోసం అనుమతుల దరఖాస్తు చేసేటప్పుడు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి. తను తీసుకున్న అనుమతుల ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎల్‌టిపిదే... అక్షయ గ్రాండ్ నిర్మాణ అనుమతుల బోగస్ వ్యవహారంలో ల్కెసెన్స్ టెక్నికల్ పర్సన్ పాత్ర చాలా కీలకం. ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి అడ్డదారిలో పొందిన అనుమతులు ఎల్‌టిపి అవినీతి వల్లే సాధ్యంమైంది. కాబట్టి భవిష్యత్తులో అవినీతి ఎల్‌టిపిల అక్రమాలు సాగకుండా నిజాయితీ వృత్తి పట్ల పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఎంతోమంది ఎల్‌టిపిలు నిజాయితీగా వ్యవహరించేవారు ఉండగా ఒకరిద్దరి చీడపురుగుల వల్ల మొత్తం వనం చెడే ప్రమాదం ఏర్పడుతోంది. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ అక్రమంగా నిర్మిస్తున్న అక్షయ గ్రాండ్ నిర్మాణంపై, సహకరించిన గత పంచాయితీ కార్యదర్శిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్షయగ్రాండ్‌లో అక్రమాలను నివారించేలా అమాయక ప్రాణాలను కాపాడటంలో కఠినంగా వ్యవహరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కొలిక్కిరాని చెముడులంక శ్రీనివాస్ నగర్ రోడ్డు సమస్య





**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఇరవై రోజులుగా జరుగుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీనివాస్ నగర్ కాలనీ రోడ్డు సమస్య కొలిక్కి రాలేదు. సోమవారం ఆ కాలనీ వాసులు ఆలమూరులో జరిగే ప్రజా పరిష్కార వేదికలో తాసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో రాజు లకు ఫిర్యాదు చేశారు. సుమారు 50 కుటుంబాలు ఉండే ఆ కాలనీకి మూడున్నర దశాబ్దాలుగా ఉన్న రోడ్డు మార్గాన్ని అక్కడ రైతులు తవ్వేసారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. లారీ తిరిగే ఆ రోడ్డు ఇప్పుడు నడిచి వెళ్లడానికి కూడా వీలు లేకుండా గోతులు పెట్టేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వారు వేసిన గ్రావెల్ రోడ్డు తవ్వేయడం అన్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మాకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వెంటనే మా సమస్య పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై ఎంపీడీవో రాజు గ్రామ పెద్దలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చలు జరిపారు. అయితే బత్తుల పెద్దకాపు అనే రైతు వాదన మరోలా ఉంది. తన పొలంలో శ్రీనివాస్ నగర్ వెళ్లే రోడ్డు ఉందని అయినప్పటికీ ప్రజల కోసం తాను ఎప్పుడూ అభ్యంతరం పెట్టలేదన్నారు. అయితే ఇప్పుడు ఆ పక్కన ఉన్న తన పనిలోకి వచ్చే వేరే రోడ్డును అడబాల రామకృష్ణ మార్గం లేకుండా చేశారని తన సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. తన పొలంలోకి వచ్చే రోడ్డును యధావిధిగా కొనసాగిస్తే శ్రీనివాస్ నగర్ కాలనీ రోడ్డు ఇవ్వడానికి అభ్యంతరం లేదని వివరించారు. అయితే రామకృష్ణ అందుకు అంగీకరించడం లేదు.తనకు చెందిన స్థలం నుంచి రోడ్డు ఇవ్వనని పట్టుపట్టారు.సోమవారం పొద్దిపోయే వరకు ఇరు వర్గాలతో చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు. దీంతో మంగళవారం మరోసారి ఇరువర్గాల వారిని గ్రామ పెద్దలను ఆలమూరు ఆఫీసు రావాలని ఎంపీడీవో రాజు సూచించారు.

## వసతి గృహ (లాడ్జి) యజమానులు నిబంధనలు పాటించాలి

- మీ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- ప్రతి వ్యక్తి యొక్క పూర్తి సమాచారం రిజిస్టర్‌లో నమోదు చేయాలి
- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వసతి గృహాలు (లాడ్జిలు) నిర్వహించే యజమానులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని, వసతి గృహ సముదాయాల పరిధిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ అన్నారు. స్థానిక రాజరాజేశ్వరి హొటల్ సమావేశపుహాలు నందు పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ సమక్షంలో... లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో భద్రత ఏర్పాట్లు నిమ్మితం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులును గుర్తించిన ఎడల పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, వసతి గృహానికి వచ్చిన ప్రతి వ్యక్తి యొక్క పూర్తి సమాచారం వారి రిజిస్టర్ నందు నమోదు చెయ్యాలని, అది ప్రతి వసతి గృహాల యజమాని యొక్క బాధ్యత అని తెలిపారు. అదే విధంగా వారికి ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ... సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏ విధమైన అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజ్ లు, తెలియని పలు రకాలు వెబ్సైట్ లింకులను ఓపెన్ చేయరాదని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాలు చెప్పరాదని సూచించారు. సైబర్ నేరాల నుండి ఏ విధంగా బయటపడాలని సూచనలను సలహాలను అందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో... ఇతర పోలీస్ సిబ్బంది, వసతి గృహాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ అక్షరలో ఫిబ్రవరి 3న సరస్వతి పూజా, అక్షర స్వీకార మహోత్సవం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి-చంద్రమాంపల్లి గ్రామంలో గల ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఫిబ్రవరి 3వ తేదిన సోమవారం ఉదయం 9 గంటలకు వేదపండితులచే సరస్వతి పూజా మరియు అక్షర స్వీకార మహోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ అక్షర విద్యా సంస్థ విద్యాధినేత నూకలమంతి పద్మారావు దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజకు కావలసిన పలక-బలపం ఉచితంగా స్కూల్ నందు ఇవ్వబడునని, అడ్మిషన్ అయిన విద్యార్థులకు ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్ నెలలలో పూర్తి డిజిటల్ తరగతులు, శిశు విహార్ కార్యక్రమాలు ఉచితంగా నిర్వహించబడునని, అక్షరాభ్యాసం చేయించగోరు చిన్నారులను ఫిబ్రవరి 1వ తేదిలోగా పాఠశాల నందు నమోదు చేయించుకోవాలని, విద్యాధినేత పద్మారావు దంపతులు పేర్కొన్నారు.

## మత్తు బంగారు భవిష్యత్తుని నాశనం చేస్తుంది

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వహించండి
- పిఠాపురం రూరల్ ఎస్సై ఎల్. గుణశేఖర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మత్తు మన బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుందని, అధిక శాతం నేరాలు మత్తు పదార్థాలు తీసుకోవడం వల్లనే జరుగుతున్నాయని పిఠాపురం రూరల్ ఎస్సై ఎల్. గుణశేఖర్ అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగేటువంటి అనర్థాలు మరియు వాటి దుష్ఫలితాలను వివరించారు. ప్రతి నేరానికి మూల కారణం మాదక ద్రవ్యాలేనని, మత్తు వలన మంచి ఏదో... చెడు ఏదో తెలుసుకునే విచక్షణ జ్ఞానాన్ని కోల్పోతామని, మత్తు మన బంగారూ భవిష్యత్తు ని నాశనం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం, పోలీసు వారు చేపట్టిన "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందరాడ, కుమారపురం గ్రామాల్లో యువతకి, విద్యార్థులకు సైబర్ క్రైమ్( డిజిటల్ అరెస్ట్ , స్టాక్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, కేవైసీ అప్డేట్ ఫ్రాడ్ )బాలల సంరక్షణ చట్టం, పోక్సో యాక్ట్ చట్టాల మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. యువత అందరికీ సైబర్ క్రైమ్ అవేర్నెస్ పోస్టర్లను అందించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం,
22 జనవరి 2025


## బసవేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో జిరాగం పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ బసవేశ్వర స్వామిని సోమవారం రాత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప దర్శించుకున్నారు. వీరికి గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రమణ్యం స్వాగతం పలికారు. దీనిలో భాగంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కరికాల భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్నిగుండం పలువురు భక్తులు తొక్కారు. ఈ కార్యక్రమంలో గాడి సత్తిబాబు, గాడి బాబురావు, కరికాల భక్త యువజన సంఘ సభ్యులు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సహాయం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సహాయాన్ని అందించడం జరుగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన సుంకర పెద సత్యవతి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురు కాబడిన రూ 93,448/- చెక్కును కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారునికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు, కుమారదేవం నీటి సంఘం అధ్యక్షులు గిరిజాల సురేష్, క్రషర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, కెవికె రంగారావు, జనసేన నాయకులు, చౌటుపల్లి శివ, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో ముగిసిన 13వ జాతీయ చెస్ పోటీలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌడా ఛైర్మన్ తుమ్మల బాబు**

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో ఈ నెల 17 నుంచి 21 వరకు ఐదు రోజుల పాటు జరిగిన 13వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొని మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పోటీలకు పెద్దాపురంలో ఉన్న శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల వేదిక కావడం చాలా సంతోషంగా ఉందని, శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల డైరెక్టర్ విజయ్‌ప్రకాష్‌ను అభినందించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోలు అర్హత ధృవపత్రాలు కౌడా ఛైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సురేష్ మాట్లాడుతూ 5 రోజులపాటు జరిగిన ఈ చెస్ టోర్నమెంటుకు కావలసిన ఏర్పాట్లు విజయ్ ప్రకాష్ బ్రహ్మాండంగా ఏర్పాటు చేశారని, చెబుతూ గెలుపొందిన విద్యార్థులు మరిన్న విజయాలు అందుకోవాలని, ఓడిన వారు




తమప్రయత్నం నిరంతరం కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఛైర్మన్ కె.వి.వి.శర్మ, మాట్లాడుతూ ఛాంపియన్‌షిప్ ఇక్కడ నిర్వహిస్తామని అడగగానే వెంటనే అంగీకారం తెలియజేసి, అన్ని ఏర్పాట్లు సమకూర్చిన విజయ్‌ప్రకాష్, వారి టీమ్‌కి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు, శ్రీప్రకాష్ సినర్జి డైరెక్టర్ విజయ్‌ప్రకాష్, మాట్లాడుతూ అండర్–7 నుండి అండర్–17 వరకు 12 విభాగాలలో 28 రాష్ట్రాల నుంచి 1200 మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేస్తూ ఈ ఛాంపియన్‌షిప్ ఇంత అద్భుతంగా క్రీడాకారులు, వారి తల్లితండ్రులు ఎంతో సహాయ సహకారాలు అందించారని, ఈ క్రీడాకారులు భవిష్యత్‌లో ఎంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి స్థానం అధిరోహిస్తారని, ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ అజిత్ కుమార్ వర్మ, ఆర్.ఎస్.ఎస్.రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటి ఛైర్మన్ ఎ.రవినాయుడు, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ సిఇఓ కాళ్ళ జ్వాలా ముఖి, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సెక్రటరీ కె.జగదీష్, శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి, పాఠశాల కోఆర్డినేటర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొలుగురి మునిరెడ్డిని పరామర్శించిన గొల్లపల్లి సూర్యారావు, చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగులూరి మునిరెడ్డి అనారోగ్యంతో రావులపాలెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ను మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హాస్పిటల్ వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జవ్వాది రవి తదితరులు ఉన్నారు.

## కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళా యాత్ర స్పెషల్ బస్




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రయాణికుల ఆదరణతో కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళా యాత్ర స్పెషల్ బస్ సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ అన్నారు. కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి వివిధ యాత్ర స్పెషల్ బస్ లను ప్రయాణికులు విశేషంగా ఆదరించాలని అదే ఉత్సాహంతో మహా కుంభమేళా యాత్ర స్పెషల్ బస్ సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన కొవ్వూరు బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరుతుందని ఏడు రోజుల యాత్ర లో వివిధ ఆలయాల సందర్శన ఉంటుందని ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహారంతో యాత్ర కొనసాగుతుందన్నారు. ఆసక్తి కలిగిన ప్రయాణికులు కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్యాలయం నందు సంప్రదించగలరని తెలిపారు.

## రావులపాలెం ఎస్సైగా రాము నియామకం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం నూతన ఎస్సైగా ఎన్.రాము నియామకం అయ్యారు. ఈయన మారేడుమిల్లి నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. రావులపాలెం టౌన్ రూరల్ సర్కిల్స్‌గా విభజింపబడి సీఐ గా శేఖర్ బాబు, ఎస్సైగా చంటి ఉండగా మరో ఎస్సైగా రాము స్టేషన్‌కు వచ్చారు.

## పి.వేమవరంలో పశువైద్య శిబిరం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం పి వేమవరం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కిరణ్మయి, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ గంగ భవానిలు పశువులకు వైద్య సేవలను అందించారు. గ్రామంలో ఉన్న రైతులంతా ఈ శిభిరాన్ని వినియోగించుకుంటూ వారి పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పి వేమవరం సచివాలయ ఉద్యోగి అయిన పశు వైద్యులు రాజు పనితీరును గుర్తించి ఆయన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామం లో ఉన్న రైతులందరికీ అందిస్తున్న సేవలను గుర్తించి అధికారుల సమక్షంలో గ్రామంలో నీటి సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముసిరెడ్డి రాంబాబు, జనసేన నాయకులు మేడిది విగ్నేశ్వరనాగబాబు, రాధకృష్ణల సమక్షంలో కూటమి నాయకులతో ఘనంగా సన్మానించి అభినందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా ఈ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్టు డా. కిరన్మయి చెప్పారు.

కార్యక్రమంలో మాగాపు పాపయమ్మ, కామధేను చారిటబుల్ ట్రస్ట్ గోశాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### వరి పైరుకు తెగులు - నీటిని పూర్తిగా తీసివేయాలి

**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలోని పలు ప్రాంతాలలో వరి పైరుకు సల్ఫైడ్ ఇంజ్యూరీ వ్యాధి సోకినట్లు వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. ఈ మేరకు పూళ్ళ దాని పరిసర ప్రాంతాలలోని వరి వ్యవసాయ క్షేత్రాలను ఏలూరు,ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఫణి కుమార్ మంగళవారం పరిశీలించారు. సదరు వ్యాధి సోకిన వరి పైరు వేళ్ళు నల్లగా మారుతాయని, దీనితోపాటు వ్యవసాయ క్షేత్రంలో నడిచినప్పుడు భూమిలో నుంచి బుడగలు వస్తాయని తెలిపారు.

దీని నివారణకు వ్యాధి సోకిన వ్యవసాయ క్షేత్రంలోని నీటిని పూర్తిగా తీసివేసి నేలను సీమ నెరలు వచ్చేంతవరకు ఎండ పెట్టాలన్నారు. వ్యవసా య క్షేత్రంలో సల్ఫర్ ఎరువులను వాడకూడదన్నారు. ఆ తరువాత వ్యవసాయ క్షేత్రంలో అవసరం మేరకు కొత్త నీరు పెట్టడాలని, బూస్టర్ డోస్‌గా పొటాష్‌ను వాడాలని. సూచించారు.

## ఆదిత్యలో విద్యార్థినిలకు పెట్టుబడి ఆవశ్యకతపై అవగాహన సదస్సు






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలలో మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ ఎనలిస్ట్ త్యాగరాజన్ సుబ్రహ్మణ్యన్‌చే అవగాహన సదస్సు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఫైనాన్స్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ మెలకువలు నేటి యువతరానికి చాలా అవసరం అని తెలిపారు. దేశ ఆర్థిక అభివృద్ధికి నేటి యువతరం పునాదిరాళ్ళు అని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన త్యాగరాజన్ సుబ్రహ్మణ్యన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, వారు ఎంతో క్లుప్తంగా మరియు సూక్ష్మంగా వివరించిన ఇన్వెస్ట్‌మెంట్ విధానాలు తమ కళాశాల విద్యార్థినులకు ఎంతగానో దోహదం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి త్యాగరాజన్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ పెట్టుబడులకు సంబంధించిన ఈక్విటీ షేర్లు, బాండ్లు, ఇటిఎఫ్‌లు మరియు మ్యూచువల్ ఫండ్స్ గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. అలాగే ఇన్‌కమ్ మరియు సేవింగ్స్ మీద విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతా జి.అబ్రాహం, కంప్యూటర్‌సైన్స్ విభాగాధిపతి జి.చిరంజీవి, మేనేజ్‌మెంట్ అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతంలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితులు మెరుగుపర్చి, ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా, ఆసుపత్రి అభివృద్ధి కొరకు వైద్యశాఖ ఉన్నతాధికారులు, వైద్యులు సహకరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కోరారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన మెడికల్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, డిస్టిక్ హాస్పిటల్ హింగోలి, మహారాష్ట్ర, కర్ణాటక డిస్ట్రిక్ట్ హెల్త్ సిస్టం ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ శంకర్రావు, డాక్టర్ రియాజ్ అహ్మద్ లను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సాదరంగా ఆహ్వానించి, గిరిజన ప్రజల ఆరోగ్య పరిస్థితులు వివరించారు. గిరిజన ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా, ఆసుపత్రి అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్ప శ్రీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య శాఖ ఉన్నతాధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శేషారెడ్డి, కమిటీ సభ్యులు షేక్ చోటు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వాసితులకు నేడు పట్టాలు పంపిణీ..దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11:00 గంటలకు అధికారిక కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆర్ అండ్ ఆర్ తాళ్ళూరు కాలనీ ప్రజలకు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## టి టైంలో చోరీ నిందితుని పట్టించిన యాపిల్ ఇయర్ ఫోన్స్



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైం షాపు పైన ఉన్న రేకు షెడ్ నుండి షాపు లోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తి..షాపు లో ఉన్న నగదు తో పాటు పలు వస్తువులు దొంగిలించిన నిందితుడు సామర్లకోటపోలీసులు అదుపులో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం సోమవారం అర్ధరాత్రి సామర్లకోట ప్రసాద్ ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న టీ టైంలో షాపు వెనుక నుండి రేకుల షెడ్డు తొలగించి టీ టైంలో దొంగ ప్రవేశించి సుమారు 40000 విలువైన వస్తువులు నగదు దొంగలించినట్లు షాపు యాజమాని సబినిడి శివ సాయి పోలీసులకు తెలిపారు. నిందితుడు షాపులో ప్రవేశించడం వెంటనే తనకు అవసరమైన వస్తువులను తీసుకుని సీసీ కెమెరాలను ఆఫ్ చేసి వెలుతురు కోసం షాపులను సామాగ్రిని వెలిగించి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ చోరీలో యాపిల్ ఇయర్ ఫోన్స్ ఆపిల్ చార్జర్ 40,000 నగదు విలువైన వస్తువులు దొంగిలించినట్లు తెలిపారు అయితే నిందితుడు యాపిల్ ఇయర్ ఫోన్స్ దొంగలించి అనంతరం మంగళవారం ఉదయం 10:30 కు ఆన్ చేయడంతో నిందితుడు ఎక్కడున్నాడు లొకేషన్ తెలియడంతో యాజమాన్యం లొకేషన్ ఆధారంగా నిందితుడు మొదట పెద్దాపురం సామర్లకోట అనంతరం కాకినాడలో ఉండగా జిపిఎస్ ద్వారా పట్టుకుని నిందితులు సామర్లకోట పోలీసులకు అప్పగించారు. దాంతో కొంతకాలంగా వరుస దొంగతనాలు పాల్పడుతున్నట్లుగా నిందితుడు పోలీసులకు తెలిపారు అయితే నిందితుడు త్వరగా దొరకడానికి కారణమైన ఆపిల్ ఇయర్ ఫోన్స్ లొకేషన్ షేర్ చేయడంతో నిందితుడు వెంటనే దొరికినట్లు పోలీసులు తెలిపారు అయితే టీ షాప్ యాజమాన్యం లొకేషన్ ఆధారంగా నిందితుని పట్టుకుని పోలీసులకు అప్పగించి వెళ్లారు అయితే నిందితుడు ఆధారాలు దొరక్కుండా షాపులోని సామాగ్రి ధ్వంసం చేసి షాపును తగలబెట్టడం ప్రయత్నం చేసినట్లు తెలిపారు నిందితుడు సామర్లకోటకు చెందిన సిద్ధి రెడ్డి జోగిరాజు గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు నిందితులు త్వరగా దొరకడానికే కారణమైన ఆపిల్స్ ఇయర్ ఫోన్స్ లొకేషన్ షేర్ చేయడంతో దొంగ త్వరగా దొరికినట్లు టీ టైమ్స్ యజమాని శివ సాయి తెలిపారు ఈ కేసును సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించాలి

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ శ్రీనివాస జూనియర్ ,డిగ్రీ కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులకు ద్వారకాతిరుమల 2 జి ఎం ఎస్కే లక్ష్మీ సుజన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా గుడ్ సమారిటన్ గురించి విద్యార్థులకు వివరించారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట చాలా క్లిష్టమైన సమయం దీన్నే గోల్డెన్ అవర్ అంటారు గుడ్ సమారిటన్ అనగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా ఏ ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేయు వ్యక్తి అని అర్థము రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్య సహాయం అందక ఎక్కువ మంది చనిపోతున్నారు.

ప్రాణాలు రక్షించడానికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రమాద బాధితులను, గాయపడిన వారికి సమయానుసారంగా వైద్యం అందించి వారి ప్రాణాలు రక్షించడం ఇవన్నీ కూడా గుడ్ సమీర్టన్ చేయగలరు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ సుస్మిత,ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం రాజమండ్రి కొంతమూరుకు చెందిన ఎలమంచిలి పూర్ణ రేఖ (24) చదువు పూర్తయి ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూస్తుంది. బొమ్మూరులో రైట్ కాలేజీ నందు డిప్లమా చేసే సమయంలో, అదే కాలేజీలో మాస్టారుగా పనిచేస్తున్న ఆత్రేయపురం మండలం, వేలిచేరు గ్రామానికి చెందిన చీల్ సురేష్ కుమార్ పరిచయం అయ్యాడు. వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు ఫిర్యాదిపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత కొంతకాలం జాప్యం చేయగా ఈరోజు ఫిర్యాది సురేష్ కుమార్‌ని పెళ్లి ప్రస్తావన తేవగా సురేష్ కుమార్ నాకు పెళ్లి అయినది నీవు ఏమి చేసుకుంటావో చేసుకోమని చెప్పగా సదరు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ ఎస్.రాము అత్యాచారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హరిదాసులను సత్కరించిన రామడుగుల సూర్యనారాయణ



పెరవలి, మేజర్ న్యూస్ : సంక్రాంతి నెల ప్రారంభం నుండి సంక్రాంతి పండుగ పూర్తి అయ్యేంత వరకు నెల రోజులు పాటు వేకువ జామునే బయలుదేరి హరినామ సంకీర్తనలతో గ్రామం అంతా తిరుగుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరం అందరికీ తెలియపరిచి అందరిని భక్తిపారవర్షంలో ఉంచగలిగే వారే హరిదాసులు అని పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామానికి చెందిన రామడుగుల సూర్యనారాయణ అన్నారు. నేటి తరుణంలో అట్టి హరిదాసులను కూడా ప్రజలు పట్టించుకోని పరిస్థితి. కానీ కుల వృత్తినే నమ్ముకుని ప్రతి సంవత్సరం హరినామ స్మరణతో విశేష సేవలు అందించిన ఇద్దరు హరిదాసులను 5 వేల రూపాయలతో పాటు నూతన వస్త్రాలు స్వయంపాకం దక్షిణ తాంబూలాలతో రామడుగుల సూర్యనారాయణ సంక్రాంతి అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోట సత్యనారాయణ, డౌలూరి శ్రీను, పువ్వల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులక్ష్మీపురం పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ వీరంరెడ్డి సత్యరాణి నాగభార్గవి అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ రోసోర్స్ మేపింగ్ వేయడం, తడి చెత్త పొడి చెత్త వేసుకొనుటకు డస్ట్ బిన్స్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా యం పి పి గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ తూర్పు లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. పంచాయతీ కార్యవర్గం సూచనలతో పారిశుధ్యం తదితర అంశాలపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. ఈ జీపీడీపీ గ్రామ సభలో సంకల్పంగా ఆరోగ్యవం తమైన గ్రామంముగా ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఎం.పి.టి.సి ఇజనగిరి ప్రసాద్, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, పలువురు మండల స్థాయి అధికారులు పాలకవర్గ సభ్యులు రౌతు శ్రీనివాస్, నైనాళాశెట్టి బృహద్, చందక వీరలక్ష్మి,ముసురుపాము రాంబాబు, నాయకులు గంగిశెట్టి సత్యనారాయణ, వీరంరెడ్డి సర్వేశ్వరరావు, అంగన్వాడి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..